# 7-A

# సంగ్రహణాత్మక మదింపు - 1 (2017 - 18)

## ప్రథమ భాష - తెలుగు

## పార్టు - ఎ & బి

తరగతి: 7 (గరిష్ఠ మార్కులు: 80) సమయం: 2.45 గం॥

---

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నపత్రంలో (పార్ట్ ఎ , బి) రెండు విభాగాలుంటాయి.
2. పరీక్ష ప్రారంభంలోనే పార్ట్ - ఎ తో పాటు పార్ట్ - బి పేపరు కూడా ఇవ్వబడుతుంది.
3. ప్రశ్నపత్రము (పార్ట్ ఎ & బి) చదువుకోవడానికి 15ని.లు జవాబులు రాయడానికి 2.30ని సమయం ఉంటుంది.
4. పార్ట్-ఎ లోని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి. పార్ట్-బి లో ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్న పత్రంలోనే రాయాలి.
5. పార్టు - ఎ లో రెండు సెక్షన్లు ఉంటాయి.
6. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
7. సమాధానాలు స్పష్టంగా రాయాలి.

---

మార్కులు : 60 పార్ట్ - ఎ

అవగాహన - ప్రతిస్పందన

1. ఈ కింది పద్యాన్ని పాదభంగం లేకుండా పూరించి భావం రాయండి. 1X8=8 మా ॥

పుస్తకములనీవు ........................................ తెలుగు బిడ్డ

(లేదా)

సత్య సూక్తి ఘటించు ........................................ సకలార్థ సాధకంబు

ఈ కింది పరిచిత గద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4X1=4 మా ॥

ఈ ధర్మభూమి అయిన కురుక్షేత్రంలో చాలా కాలం క్రితం సక్తుప్రస్థుడనే పేరుగల గృహ యజమానుడు ఉండేవాడు. అయనకు ఒకే కుమారుడుండేవాడు. ఆ అబ్బాయికి కూడా వివాహమయింది. వాళ్ళు నలుగురూ సర్వభూత కోటిని దయతో చూస్తూ, కామ క్రోధాలను విడిచి తపస్సు చేసుకుంటున్నారు. కొడుకూ, కోడలూ ఆ వృద్ధులను సేవిస్తూ ఉండేవారు. ఎవ్వరికీ హానిచేయకుండా ఏపూటకు ఆపూట దొరికిన దాన్ని తిని తృప్తిగా జీవితం గడుపుతున్నారు. పరబ్రహ్మ మీదనే మనస్సు నిలిపి జీవితం సాగించడానికే ఆహారం తీసుకొనేవారు. ఆ జీవితం కూడా పరమేశ్వర ధ్యానానికే అర్పించేవారు.

2. సక్తు ప్రస్థుని కుటుంబం తమ జీవితాన్ని ఎలా గడిపేవారు?
3. సర్వ భూతకోటి అంటే నీవేమనుకుంటున్నావు?
4. అన్నా తమ్ముడు; తల్లీ తండ్రి వంటి పదాలను జంట పదాలంటారు. అటువంటివి పై పేరాలో ఉంటే వెదికి రాయండి.
5. పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

**ఈ కింది అపరిచిత గద్యాన్ని చదివి ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు రాయండి 4X1=4 మా ॥**

ప్రపంచంలోని అతిపెద్ద పాఠశాల స్థాయి సైన్స్ పోటీల్లో భారత విద్యార్థులు అబ్బురపరచారు. మే నెలలో అమెరికాలో జరిగిన 'ఇంటెల్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఫెయిర్' లో మన విద్యార్థులు 6 బహుమతులు గెల్చుకొని మేమే భావిభారత శాస్త్రవేత్తలం అనిపించుకున్నారు. ఆ పోటీల్లో మన దేశానికి చెందిన పన్నెండేళ్ళ ప్రశాంత్ రంగనాథన్ పాల్గొని రైతులకు ముఖ్యమైన పురుగు మందుల సమస్యకు పరిష్కారం సూచించాడు. ఇతను "పురుగు మందుల జీవ విచ్ఛిన్న శీలత" అనే ప్రయోగం ద్వారా సులువుగా భూమిలో కలిసిపోయేలా పురుగు మందుల్ని మార్చవచ్చని, దీనికి స్థానిక బాక్టీరియా దోహదపడుతుందని సప్రమాణంగా నిరూపించాడు. దీని వలన పొలాలు అనేక దుష్ప్రభావాలనుంచి బయటపడవచ్చు.

ప్రశ్నలు:

6. పురుగు మందులు ఎక్కువగా వాడటం వలన రైతులు ఏ విధంగా నష్టపోతున్నారని నీవనుకుంటున్నావు?
7. రంగనాథన్ ఏ ప్రయోగం ద్వారా రైతుల సమస్యకు పరిష్కారం సూచించాడు?
8. పురుగు మందులు భూమిలో కలిసిపోవడానికి ఏ సూక్ష్మజీవి తోడ్పడుతుంది?
9. పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

**ఈ కింది పద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4X1=4 మా ॥**

కవి కలంబున గల యలంకార రచన
కలదు కలదోయి శిల్పి, నీయులి ముఖమున
గాక పోయిన బెను రాతికంబములకు
గుసుమ పల్లవు లే రీతి గ్రుచ్చినావు?

10. అలంకార రచన ఎవరు చేయగలరు?
11. శిల్పి శిలలను దేనితో చెక్కుతాడు?
12. స్తంభం అనే అర్థం వచ్చే పదం పై పద్యంలో ఉంది. దాన్ని గుర్తించి రాయండి?
13. పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

**ఈ కింది అపరిచిత గేయాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **4X1=4 మా ॥**

పిచుకా పిచుకా పిచుకా
ఎందుకు నువ్వు అదృశ్యమయ్యావ్!
ఇళ్ళల్లోనూ, వసారాల్లోనూ
మెత్తని, చక్కని గూళ్ళను అల్లి
కిచకిచమంటూ శబ్దం చేస్తూ
పంట పొలాలకు రక్షణగా
రైతుల మదిలో కొలువుంటావ్!
పిచుకా పిచుకా పిచుకా
పురుగు మందులూ, సెల్‌టవర్లూ
నీ మెడకు ఉరితాడు బిగిస్తుంటే
కనుమరుగయ్యావా పిచుకా!

**ప్రశ్నలు:**

14. పిచుకలు గూళ్ళు ఎక్కడ పెడుతుంటాయి?

15. పిచుకలు కనుమరుగవ్వడానికి కారణం ఏమిటనుకుంటున్నావు?

16. రైతులకు పిచుకలకంటే ఎందుకు ఇష్టం?

17. పై గేయం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

**వ్యక్తీకరణ – సృజనాత్మకత** **36 మార్కులు**

**ఈ కింది లఘు ప్రశ్నలకు జవాబులు రాయండి.** **2X2=4 మా ॥**

18. "శ్రీలు పొంగిన జీవగడ్డ" పాఠ్యభాగ రచయిత గురించి మీకు తెలిసిన విషయాలు రాయండి.

19. అన్ని దానాలలో ఏ దానం గొప్పదని నీవు భావిస్తున్నావు? ఎందుకు?

**ఈ కింది వ్యాసరూప ప్రశ్నలకు జవాబులు రాయండి.** **4X8=32 మా ॥**

20. "శాశ్వతుడవోయి నీవు నిశ్చయముగ" అని కవి ఎవరిని ఉద్దేశించి అన్నాడో సవివరంగా రాయండి.

(లేదా)

శ్రీలు పొంగిన జీవగడ్డ, పాలు పారిన భాగ్యసీమ అయిన మనదేశం యొక్క గొప్పదనాన్ని వివరిస్తూ రాయండి.

21. ముంగిసకు ఒకవైపు శరీరం బంగారంగా ఎందుకు మారిందో దానికి కారణమైన కథను రాయండి.

(లేదా)

అతిథి మర్యాద పాఠం ఆధారంగా మానవులందరూ అలవరచుకోవలసిన మంచి గుణాలు ఏవి?

22. సుశీల్, సాగర్, సునీతల స్థానంలో మీరుంటే, మీ మిత్రులతో కలిసి వృద్ధాశ్రమానికి ఎలా సాయపడతారో ఆలోచించి రాయండి

(లేదా)

రాబోయే సెలవులలో మీరు ఏమేం మంచి పనులు చేస్తారో రాయండి.

23. మేలిమి ముత్యాలు పాఠం ఆధారంగా మీకు నచ్చిన నాలుగు సూక్తులు రాయండి.

(లేదా)

అతిథి మర్యాద పాఠంలో సక్తుప్రస్థుడు అతిథిని ఆదరించిన సంఘటనను సంభాషణ రూపంలో రాయండి.

అతిథి : ఆకలి ... ఆకలి....!

సక్తుప్రస్తుడు : అయ్యా! దయచేయండి.